www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -341 బుధవారం18 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disirtcts

## కాబూల్ ఆసుపత్రిపై పాక్ దాడి..

- ఘటనలో 400 మందికి పైగా మృతి..
- 250 మందికి గాయాలు
- ఇది సైనిక చర్య కాదు.. మారణహోమం అని ఖండించిన భారత్
- రంజాన్ మాసంలో దాడి చేయడం పాక్ కిరాతక చర్య అని విమర్శ
- పాక్‌ను జవాబుదారీ చేయాలని అంతర్జాతీయ సమాజానికి భారత్ పిలుపు



**కాబూల్(**
ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఒక ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిలో 400 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

# హీటెక్కిన అసెంబ్లీ

## కాంగ్రెస్ హామీలపై ప్రశ్నించిన కేటీఆర్
## తిప్పికొట్టిన అధికారపక్షం





- సభను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ మంత్రుల ఆగ్రహం
- బ్యాంకు లింకేజితో కలిపి రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణమిచ్చాం: భట్టి
- వడ్డీలేని రుణాలు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తా..
- లేకుంటే భట్టి చేయాలి : కేటీఆర్
- రూ. 56 వేల కోట్ల ఒప్పందాలు చేసుకున్నాం : మంత్రి శ్రీధర్‌బాబు
- మహిళలంటే ఎందుకంత చులకన? : మంత్రి సీతక్క
- స్పీకర్ అందరి హక్కులనూ కాపాడాలి : తలసాని
- గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో గరంగరం

**హైదరాబాద్‌మార్చి17ప్రజావినికిడి**
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం సాగింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు అధికార పక్షం తప్పులను ఎత్తిచూపితే, బీఆర్ఎస్ వైఫల్యాలను అధికార పక్షం ఎండగట్టింది. మంగళవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. కాంగ్రెస్ సభ్యులు బాలూనాయక్ తీర్మానాన్ని ప్రతిపాదించగా, విప్ ఆది శ్రీనివాస్ బలపర్చారు. వారిద్దరూ తీర్మానంపై మాట్లాడారు. చర్చలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే తారకరామారావు (కేటీఆర్) కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను చదువుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. ఆరుగ్యారంటీల అమలుపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఎవరి వాదనలు వారు వినిపించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఊదరగొట్టిందంటూ కేటీఆర్ చేసిన విమర్శలపై మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా సంఘాలకు వడ్డీ చెల్లించకుండా ఎగొట్టారంటూ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. కేటీఆర్ విమర్శలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డిదుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క ధీటుగా సమాధానం చెప్పారు.

### జీరో వ్యాల్యూ సీఎం420 సర్కార్ : కేటీఆర్

'గవర్నర్ ప్రసంగానికి విశ్వసనీయత, గౌరవం లేదు. సీఎం సంతకానికి జీరో వ్యాల్యూ. ప్రజల దృష్టిలో కాంగ్రెస్ సర్కార్‌కు జీరో వ్యాల్యూ. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి సంతకం చేసిన ఫైలు ఎక్కడకు పోయింది? **మిగతా** 2లో...

## దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

- పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే
- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,మార్చి17ప్రజావినికిడి**
ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు **మిగతాది** 2లో...





## సిట్‌కు డ్రగ్స్ కేసు

- మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు
- రెండు రోజుల క్రితం రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌పై ఈగల్ పోలీసుల దాడి
- 11 మందిని పరీక్షించగా ఆరుగురికి పాజిటివ్
- పైలట్ రోహిత్ రెడ్డి, మరో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు
- ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్
- ఈ కేసు దర్యాప్తు కోసం సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో సిట్ ఏర్పాటు

2లో.

## దివ్యాంగులకు ఉగాది కానుక..
### ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం..

- నేడు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభం
- సహాయకులకు 50 శాతం రాయితీ
- రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల మందికిపైగా దివ్యాంగులకు లబ్ధి
- దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించనున్న చంద్రబాబు, పవన్

2లో.



## తోపుడు బండితో అసెంబ్లీకి బీజేపీ ఎమ్మెల్యేలు...

- రైతుల వినతిపత్రాలతో అసెంబ్లీకి బీజేపీ ఎమ్మెల్యేలు
- తోపుడు బండిని గేటు వద్దే అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బంది




2లో.

## హ్యాం రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణం

### హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
### : మీడియాతో చిట్‌చాట్‌లో హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి

**హైదరాబాద్ మార్చి17ప్రజావినికిడి**
రాష్ట్రంలో హ్యాం రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి టి హరీశ్ రావు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో అసెంబ్లీలో మీడియాతో వారు చిట్‌చాట్ నిర్వహించారు. ఆర్ అండ్ బీ రూ.12 వేల కోట్లు, పంచాయతీరాజ్ శాఖ రూ.ఆరు వేల కోట్లలో పది శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులు పెట్టారని అన్నారు. రూ.1,800 కోట్లు నేరుగా వస్తాయనీ, వాటిని నాలుగు రాష్ట్రాల ఎన్నికలకు పంపేందుకు ప్రణాళిక రూపొందించారని చెప్పారు. జలయజ్ఞం కాదు ధనయజ్ఞమనీ, జేబులు దండుకుంటున్నారనీ, నాడు తెలుగుదేశం, రేవంత్‌రెడ్డి అంతటా ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కమీషన్ల కోసమే హ్యాం రోడ్ల పేరుతో రూ.వేల కోట్లు దండుకునేందుకు ప్రణాళిక వేశారని అన్నారు. దేశం మొత్తం జాతీయ రహదారులు సాధారణంగా 20 నుంచి 30 శాతం వరకు టెండర్లు తక్కువ ధరకు**మిగతాది** 2లో...




## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం

- కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్
- తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్న డ్రగ్స్ వ్యవహారం
- డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడానికి బీఆర్ఎస్ పాలనే కారణమన్న మహేశ్ గౌడ్
- ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని వ్యాఖ్య
- ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్న



2లో.

## హైదరాబాద్‌లో రూ.1,650 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా




2లో.



## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..

4లో.

# సిట్ కు డ్రగ్స్ కేసు

**హైదరాబాద్,మార్చి17ప్రజావినికిడి**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

## దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతృత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

## హ్యాం రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

వెళ్తాయని చెప్పారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో 15 నుంచి 20 శాతం అధిక ధరకు వెళ్తున్నాయని వివరించారు. తేడా 50 శాతం వస్తోందన్నారు. సీఓటీకి వెళ్లకుండా నేరుగా శాఖాపరమైన కమిటీ ఆమోదించేలా చేశారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు. నాడు జలయజ్ఞంలో మూడు శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులు ఉంటేడ ఇప్పుడు పది శాతానికి పెంచారని వివరించారు. మొత్తం 34లో ఇప్పటి వరకు తెరిచిన 24 టెండర్ల సాంకేతిక బిడ్లు చూస్తే దాదాపు 16 టెండర్లలో ఇద్దరు మాత్రమే వేశారని చెప్పారు. ముందే రింగ్ అయ్యారని విమర్శించారు. కుమ్మక్కై ముందే మాట్లాడుకుని అధిక ధరకు టెండర్ వేసేలా చేశారని అన్నారు. ఇప్పటివరకు టెండర్ ధరలో ఐదు శాతం మాత్రమే ఎక్కువకు వెళ్లేలా సీలింగ్ ఉండేదనీ, ఇప్పుడు హ్యాం రోడ్లకు ఆ నిబంధనను ఎత్తేయడంతో ఎంత ఎక్కువకు అయినా వేసుకోవచ్చని చెప్పారు. హ్యాం రోడ్ల టెండర్లలో పెద్ద కుంభకోణం జరిగిందని విమర్శించారు. నల్లగొండలో రెండు కంపెనీలు మాత్రమే టెండర్లు వేశాయన్నారు. టెండర్లలో అవినీతి జరిగిందనీ, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. దీనిపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌కు, రిజర్వ్ బ్యాంకుకు ఫిర్యాదు చేస్తామన్నారు. టెండర్లలో పాలు పంచుకున్న అధికారులు, కాంట్రాక్టర్లపై బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ పద్దులు చర్చకు వచ్చినపుడు బీఆర్ఎస్ తరపున మరిన్ని ఆధారాలు బయటపెడతామని చెప్పారు. హైకోర్టు విచారణకు పట్టుబడతామని అన్నారు. సింగరేణి శ్రీరాంపూర్ టెండర్ వ్యవహారాన్ని తాము బయటపెట్టిన తర్వాత తక్కువ టెండర్‌కు పోయిందని గుర్తు చేశారు.

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం...

**హైదరాబాద్, మార్చి17ప్రజావినికిడి**

తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా? అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ తరపున బీ-ఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే పార్టీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఈగల్ టీమ్'ను ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దుతున్నారని, గతంలో టెస్టులకు భయపడి పారిపోయిన వారు ఎవరో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేయడం, మరోవైపు మండలిలో మహేశ్ కుమార్ గౌడ్ విసిరిన ఈ 'డ్రగ్ టెస్ట్' ఛాలెంజ్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి.

## హైదరాబాద్‌లో రూ.1,650 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**హైదరాబాద్, మార్చి17ప్రజావినికిడి :** నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో రూ.1,650 కోట్ల విలువైన 11 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 2 ఎకరాలు పార్కు కోసం, 5 ఎకరాలు శ్మశాన వాటిక కోసం, 4 ఎకరాల డంప్ యార్డుకు చెందినదిగా ఉంది. రంగరెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ విలేజ్‌లోని సెంట్రల్ పార్కు కాలనీలో పార్కు కోసం 2 ఎకరాలు కేటాయించారు. సర్వే నంబరు 110/1 లో 148 ప్లాట్లతో 16 ఎకరాల మేర సెంట్రల్ పార్కు కాలనీ ఫేజ్-1 పేరుతో 1998లో లే ఔట్ వేశారు.

ఇందులో 2 ఎకరాలను పార్కు కోసం కేటాయించగా, మున్సిపల్ అధికారులు పార్కు స్థలంగా హద్దులు నిర్ధారించి ప్రహరీ కూడా నిర్మించారు. పార్కు కోసం కేటాయించిన భూమి తమదంటూ కొంతమంది ఆక్రమించే ప్రయత్నం చేశారు. హైడ్రా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలసి హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. 2 ఎకరాల పార్కు స్థలంగా నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం పార్కులో తాత్కలికంగా వేసిన షెడ్డులను తొలగించింది. 2 ఎకరాల పార్కు స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

**ప్రగతినగర్‌లో 9 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా**

ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువుకు ఆనుకుని ఉన్న 5 ఎకరాల శ్మశానవాటిక, పక్కనే ఉన్న 4 ఎకరాల డంపింగ్ యార్డు ఆక్రమణలకు గురౌతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో విచారించింది.

# కాబూల్ ఆసుపత్రిపై పాక్ దాడి..

(మొదటి పేజీ తరువాయి)

ఇది సైనిక చర్య ముసుగులో జరిగిన మారణహోమం అని, పాకిస్థాన్ చర్య క్షమించరానిదని మండిపడింది.
తాలిబన్ ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 9 గంటల సమయంలో కాబూల్‌లోని 2,000 పడకల సామర్థ్యం గల 'ఉమిద్ అడిక్షన్ ట్రీట్‌మెంట్ హాస్పిటల్'పై పాక్ వైమానిక దాడులు జరిపింది. ఈ ఘటనలో 400 మందికి పైగా మరణించగా, మరో 250 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూ) తీవ్రంగా స్పందించింది. "ఇది పిరికిపంద చర్య, క్షమించరాని హింస. సైనిక లక్ష్యం కాని ఒక వైద్య సదుపాయంపై దాడి చేసి ఇంత మంది పౌరుల ప్రాణాలను తీయడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించలేం. పాకిస్థాన్ ఇప్పుడు ఒక మారణకాండకు సైనిక చర్య అని పేరు పెట్టే ప్రయత్నం చేస్తోంది" అని తన ప్రకటనలో



పేర్కొంది.పాక్ చేపట్టిన ఈ దుశ్చర్య ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దారుణమైన దాడి అని, ఇది ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ప్రత్యక్ష ముప్పు అని భారత్ స్పష్టం చేసింది. తన అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సరిహద్దుల ఆవల హింసకు పాల్పడటం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిందని, దాని బాధ్యతారహిత ప్రవర్తనకు ఇది నిదర్శనమని విమర్శించింది.
ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు శాంతి, కరుణకు ప్రతీకగా భావించే పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత హేయమైన చర్య అని భారత్ పేర్కొంది. "ఒక ఆసుపత్రిని, అక్కడి రోగులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతం, ఏ చట్టం, ఏ నైతికత సమర్థించదు" అని వ్యాఖ్యానించింది. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీ చేయాలని, ఆఫ్ఘన్ పౌరులపై పాక్ చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలని భారత్ పిలుపునిచ్చింది.
ఈ విషాద సమయంలో ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు భారత్ సంఘీభావం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారానికి, ప్రాదేశిక సమగ్రతకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపింది.

# దివ్యాంగులకు ఉగాది కానుక..

## ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం..

**మార్చి17ప్రజావినికిడి**

ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు రేపు (మంగళవారం) మంగళగిరిలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతేడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పుడు నెరవేరుస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు.ఈ పథకం ద్వారా 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. వారితో పాటు ప్రయాణించే సహాయకులకు టిక్కెట్‌లో 50 శాతం రాయితీ లభిస్తుంది. గతంలో పరిమిత వర్గాలకే వర్తించిన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు 4 నుంచి 21 కేటగిరీల దివ్యాంగులకు విస్తరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులు, వారి సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనుంది. మహిళల కోసం ఉద్దేశించిన 'స్త్రీ శక్తి' బస్సుల్లో కూడా దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.మంగళగిరిలో పథకాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణిస్తారు. ప్రయాణం ముగిశాక ముఖ్యమంత్రి వారి కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ స్థానిక ఎమ్మెల్యేలు 'దివ్యాంగ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వారు కూడా దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేస్తారు.ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం కోసం రూ. 1,826 కోట్లకు పైగా ఖర్చును భరిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పిస్తోంది.

# తోపుడు బండితో అసెంబ్లీకి బీజేపీ ఎమ్మెల్యేలు...

**హైదరాబాద్, మార్చి17ప్రజావినికిడి**

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీ వద్ద వినూత్న నిరసనకు దిగారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని, రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, రైతుల నుంచి సేకరించిన వినతిపత్రాలను ఓ తోపుడు బండిపై పెట్టుకుని అసెంబ్లీకి చేరుకున్నారు.ఎమ్మెల్యేలు పాల్వాయి హరీశ్, పాయల్ శంకర్ నాయకత్వంలో, వారి మద్దతుదారులతో కలిసి అసెంబ్లీ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం నుంచి నిరసన ప్రారంభించారు. ఫసల్ బీమాను అమలు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. రైతుల వినతులను ప్రభుత్వానికి అందజేసి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని వారు తెలిపారు. అయితే, అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద భద్రతా సిబ్బంది వారిని అడ్డుకున్నారు. తోపుడు బండిని లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు. వినతిపత్రాలను తమకు అందజేస్తే, సంబంధిత అధికారులకు చేరవేస్తామని భద్రతా సిబ్బంది హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను వెంటనే అమలు చేయాలని, రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేయాలని, రైతు భరోసా నిధుల విడుదలలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి బడ్జెట్‌లో ఫసల్ బీమా అమలు చేస్తామని చెప్పి ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వ పంటల బీమా పథకం కూడా అమలు కావడం లేదని విమర్శించారు.
ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతులను మోసం చేసిందని ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. రైతు భరోసా పథకం కింద కూడా రైతులకు ఆర్థిక సాయం అందడం లేదని, తగిన సమయంలో ప్రభుత్వంపై రైతులు తమ ఆగ్రహాన్ని చూపిస్తారని హెచ్చరించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. రైతులు తమ సమస్యలను వివరిస్తూ ఇచ్చిన వినతిపత్రాలను ముఖ్యమంత్రికి అందజేయాలనే ఉద్దేశంతోనే ఇక్కడికి వచ్చామని మరో ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

# హీటెక్కిన అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ ఫైలును వెలికితీసేందుకు సిట్ వేయాలి' అని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు అసెంబ్లీలో డిమాండ్‌చేశారు. ఆరు గ్యారంటీల విషయంలో రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగం తప్పులతడక అని విమర్శించారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు అన్నట్టుగా కాంగ్రెస్ పాలన ఉందన్నారు. కమీషన్లు, డైవర్షన్లు, బుల్డోజర్ల చప్పుళ్లు, అప్పులు, బూతుల మోతలు తప్ప ఏమీ లేవని ఎద్దేవా చేశారు. అప్పుల్లో తెలంగాణ ఆల్‌టైం రికార్డు సృష్టించిందని విమర్శించారు. 420 హామీల మ్యానిఫెస్టో అమలు ఏమైంది? ఒక్కో కుటుంబానికి రూ.2.50 లక్షలు ఎక్కడ అందుతున్నాయి? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. పెన్షన్లు పెంచి ఇవ్వనందుకు ధన్యవాదాలు తెలపాలా? నిరుద్యోగులకు భృతి, ఉద్యోగాలు భర్తీ విస్మరించినందుకు ధన్యవాదాలు తెలపాలా? అని నిలదీశారు. ఎన్నికలకు ముందు ప్రచారంలో రేవంత్‌రెడ్డి దానకర్ణుడిలా మాట్లాడి, ఓట్లు వేశాక కుంభకర్ణుడిలా నిద్రిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా 2014-23 మధ్య కాలంలో ఇచ్చిన రేషన్‌కార్డుల గురించి ప్రస్తావించారు. గవర్నర్ ప్రసంగంలోనే రెండున్నరేండ్ల పాలనలో ఐటీ రంగంలో ఏడు వేల ఉద్యోగాలు తగ్గిపోయాయని ఉందని ఎత్తిచూపారు. ఐటీ ఎగుమతులు, గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడుల ఒప్పందాలపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతున్నదని విమర్శించారు. సీఎం, మంత్రులు నిధులు తేవడానికి ఢిల్లీకి వెళ్లడం లేదనీ, ఢిల్లీకి వెళ్లి నిధులు ఇచ్చి వస్తున్నారని ఆరోపించారు. మహిళలకు రూ. 57వేల కోట్ల వడ్డీలేని రుణం ఇచ్చినట్టు కాగితం చూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానంటూ కేటీఆర్ సవాల్ విసిరారు. లేదంటే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తన పదవి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. మూడుసార్లు రైతుబంధు ఆపారని విమర్శించారు. వరికి బోనస్ విషయంలో కొర్రీలు పెట్టిన కాంగ్రెస్‌డమిగతా పంటలకు బోనస్ ఇవ్వడం లేదన్నారు. మహిళలకు రూ. 2500, ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. గురుకులాల్లో విషాహారం తిని రెండు వందల మందికిపైగా పిల్లలు చనిపోయారని చెప్పారు. విదేశీ విద్యా నిధులను ఆపేసి విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున భూముల పందేరానికి తెరలేపిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ. 16 వేల కోట్లతో మూసీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తే, కాంగ్రెస్ సర్కారు దాన్ని రూ.1.5 లక్షల కోట్లకు అంచనా వేసిందని చెప్పారు. రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్ల కోసం పేదల ఇండ్లను కూల్చుతున్నారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో గ్రాఫిక్స్ మాయాజాలం చేస్తున్నారన్నారు. జర్నలిస్టులపైనా, సోషల్‌మీడియాపైనా అణిచివేతకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని సర్కారు భావిస్తోందనీ, అది సాధ్యం కాదని స్పష్టం చేశారు.

**మహిళలు అంటే ఎప్పుడూ చులకనే : మంత్రి సీతక్క**

బీఆర్ఎస్‌కు మహిళలు అంటే ఎప్పుడూ చులకనే అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. బ్యాంక్ లింకేజి ద్వారా మహిళా సంఘాలకు రూ. 57వేల కోట్లు వడ్డీలేని రుణం ఇచ్చామన్నారు. 99శాతం మహిళా సంఘాలు తీసుకున్న అప్పుకు రీపేమెంట్ బాగా చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభయహస్తం రూ. 3వేల కోట్లు ఎగొట్టిందన్నారు.

**ఓపిక తెచ్చుకోండి : మంత్రి కోమటిరెడ్డి**

కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. రేషన్ కార్డులు ఇచ్చినందుకు, యంగ్ ఇండియా స్కూల్ కట్టిస్తున్నందుకు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ఇచ్చినందుకు, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నందుకు, సన్నవడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలని కేటీఆర్‌కు సూచించారు. తమ ప్రభుత్వం పేదల కోసమే ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు రూపాయల అప్పులు చేసిపోతే ఒప్పందాల్లో భాగంగా పదేండ్ల తర్వాత తమ ప్రభుత్వం వడ్డీలు కడుతున్నదనీ, అప్పుల రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు కేటీఆర్ తమ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపాలన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఓపికగా ఉండాలని హితవుపలికారు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టినందుకు రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**కంపెనీల ఒప్పందాలపై శ్వేతపత్రం : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

బయట ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు తెచ్చి కేటీఆర్ చదువుతున్నట్టు ఉందని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. బీఆర్ఎస్ మాదిరిగా ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు కేంద్రం చుట్టూ తిరగట్లేదని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క అడుగు తగ్గి అయినా కేంద్రం దగ్గరకు వెళ్తామని చెప్పారు. తమది జాతీయ పార్టీ అనీ, ఢిల్లీ రాజకీయాలు తప్పనిసరిగా ఉంటాయని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఫ్లాప్ కాలేదన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో ఫ్లాప్ అయింది బీఆర్ఎస్ పార్టీ అని ఎత్తిచూపారు. ఆయా కార్పొరేట్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం రూ. ఆరు లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నదనీ, త్వరలోనే ఆ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటించారు. చేసుకున్న ఒప్పందాల్లో 35 శాతమే అమలవుతాయని మహారాష్ట్ర ప్రభుత్వ అనుభవం తెలుపుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఐటీ అభివృద్ధి, ఎగుమతులు, ఎంఓయూల విషయంలో సంఖ్యాపరంగా తేడాలుంటే సరిచేసుకుంటామని స్పష్టం చేశారు. ఫార్మాసిటీలో గ్రీన్ ఫార్మాకు ప్రాధాన్యత ఇస్తున్నామనీ, ఇదే విషయాన్ని కోర్టుకు చెప్పామని తెలిపారు. ప్రతి అంశాన్నీ గోబెల్స్‌ను మించి ప్రచారం చేయడంలో కేటీఆర్‌ను మించిన వారు లేరని ఎద్దేవా చేశారు. కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మంథనిలోజంట హత్యలకు కారకులెవరని కేటీఆర్‌ను ప్రశ్నించారు. దానిపై సీబీఐ విచారణ జరుగుతోందన్నారు.

**మహిళలకు రూ. 57వేల కోట్ల వడ్డీ లేని రుణం ఇచ్చాం : భట్టి**

తమ ప్రభుత్వం మహిళలకు రూ.57వేల కోట్ల వడ్డీలేని రుణం ఇచ్చిందని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఇందిరా క్రాంతి పథకం కింద మహిళలకు బీఆర్ఎస్ వడ్డీలేని రుణాన్ని నిలిపివేసిందని గుర్తుచేశారు. ఉచిత విద్యుత్, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ వంటి విషయాలేవీ కేటీఆర్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా ఇంటికో ఉద్యోగం, దళిత సీఎం, మూడెకరాల భూ పంపిణీ హామీలిచ్చి ప్రజలను మోసం చేయట్లేదన్నారు.

**హక్కులను కాపాడాలి : బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత తలసాని శ్రీనివాస్‌యాదవ్**

స్పీకర్ అందరి హక్కులను కాపాడాలనీ, అధికార పక్షం వైపు ఉండొద్దని బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. అధికార పక్షం నుంచి గంటన్నరకుపైగా బాలునాయక్, ఆది శ్రీనివాస్ మాట్లాడితే తాము సైలెంట్‌గా వింటూ నోట్ చేసుకున్నామన్నారు. ఇప్పుడు తమకు మాట్లాడే అవకాశం వచ్చిందనీ, మధ్యలో మంత్రులు జోక్యం చేసుకోవడం సభా మర్యాద కాదని చెప్పారు. ఏమైనా అభ్యంతరాలుంటే మంత్రులుగానీ, డిప్యూటీ సీఎంగానీ, సీఎంగానీ రిప్లరు ఇచ్చే సమయంలో మాట్లాడాలని సూచించారు. తమ హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం18 మార్చి 2026

# నాగోల్ చెరువులో గుర్రపు డెక్క ఆకుల తొలగింపు..

**ప్రజావినికిడి,(నాగోల్ ):మార్చ్ 17,**
నాగోల్ చెరువులో గుఱ్ఱపుడెక్క ఆకులతో నిండిపోవడంతో దోమల సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై ఆయన వెంటనే స్పందించి గత శుక్రవారం నియోజకవర్గంలోని నాగోల్ చెరువును స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన సుధీర్ రెడ్డి గుఱ్ఱపుడెక్క ఆకులను రెండు మూడు రోజుల్లో పూర్తిగా తొలగించే చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు అధికారులు వెంటనే అప్రమత్తమై నాగోల్ చెరువులో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకుల తొలగింపు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పోచంపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్య దృశ్య ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షణలో అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఆరోగ్యమే సంరక్షణగా స్థానిక జీహెచ్ఎంసీ ఎంటమాలజిస్ట్ సిబ్బంది పర్యవేక్షణలో చెరువులోని గుఱ్ఱపుడెక్క ఆకులను తొలగించే పనులు కొనసాగుతున్నాయి.అదేవిదంగా ప్రతి కాలనీలో ఉమ్మడి నాగోల్ డివిజన్ కాలనీల్లో ఫాగింగ్ కార్యక్రమం కూడా చేపడుతున్నమని తెలిపారు.ఈ కార్యక్రమం బి. ఆర్.ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తూర్పటి చిరంజీవి, చింతలపాటి రమేష్,రాజు, సతీష్ యాదవ్,పోచంపల్లి రాజేందర్ రెడ్డి,మురళీ మోహన్ గౌడ్, గుత్తా భాస్కర్ రెడ్డి,ఎల్లయ్య, సంతోష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యేసుధీర్ రెడ్డి చొరవతో నాగోల్ చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకుల తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షణలో పోచంపల్లి రాజేందర్ రెడ్డి.

# బూర్గుల రైతు వేదికలో రైతులకు కిట్ల పంపిణీ




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రైతులు రసాయన ఎరువులను వీడి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఆర్జించవచ్చని మండల వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని బూర్గుల రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ పథకమైన నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ కింద ఎంపికైన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ నిషాంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కిట్లలో జీవామృతం, ఘనజీవామృతం,బీజామృతం తయారీకి అవసరమైన పదార్థాలతో పాటు వాటి వినియోగంపై పూర్తి స్థాయి సూచనలు ఉన్నాయని తెలిపారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు,సాంకేతిక మెళకువలు, ప్రభుత్వ రాయితీలపై అవగాహన కల్పించారు.పెట్టుబడి లేని వ్యవసాయానికి అవసరమైన ద్రావణాల తయారీకి ఈ కిట్లు ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాంబాబు,తేజ్ కుమార్,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నందిగామలో వినియోగదారుల హక్కు చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు

## ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ప్రపంచంలో మనమందరం వినియోగదారులమే,మన హక్కులను చట్టాలను మనము పూర్తిగా తెలుసుకోవాలి,మనల్ని మనమే మోసపూరిత వ్యక్తుల నుండి రక్షించుకోవాలని,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి అన్నారు.మార్చి 15వ తేదీ వినియోగదారుల హక్కు చట్టం దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని నందిగామ గ్రామపంచాయతీలో వినియోగదారుల హక్కు చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితీ తో పాటు, సిఐ ప్రసాద్, న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మల్యాల సాహితి ని గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,డిప్యూటీ సర్పంచ్ వెంకటేష్,వార్డ్ మెంబర్లు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.
అనంతరం జరిగిన కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి మాట్లాడుతూ మనందరం వినియోగదారులమే,వస్తువులు కొనేటప్పుడు జాగ్రత్త వహించాలని,నాణ్యమైన వస్తువుల్ని కొనాలని,తప్పకుండా రసీదు పొందాలని,గడువు ముగిసిన వస్తువులను కొనరాదని, మోసాల బారిన పడరాదని, నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని,ఆన్లైన్ మోసాలకు బలి కావద్దని, అనవసరమైన వెబ్ సైట్లను ఓపెన్ చేయవద్దని,ఒకవేళ మనం నష్టపోతే జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో వినియోగదారుల ఫోరంలు ఉన్నాయని,వాటి ద్వారా మనం నష్టపరిహారాన్ని పొందవచ్చు అని, మోసపోయినప్పుడు నష్టపరిహారం పొందడం కూడా మన హక్కేనని సమావేశానికి విచ్చేసిన వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, డిప్యూటీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్,సీఐ ప్రసాద్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాల్ రావు,న్యాయవాదులు నరేంద్రనాథ్,జయమ్మ,అంతారం నర్సింలు,శ్రీనివాస మూర్తి,రూప్ సింగ్,బొమ్మగళ్ల రమేష్,వార్డ్ మెంబెర్ నర్సింలు,చించేటి శివ,కొనుముల కిట్టు,నందిగామ పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక ధృఢత్వానికి మానసిక ఉల్లాసానికి కృషి చేస్తాయి..

## మాజీ మంత్రి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి..

## సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన మల్లారెడ్డి..





**ప్రజావినికిడి, (ఘట్ కేసర్):**
క్రీడలు యువకుల శారీరక ధృఢత్వానికి , మానసిక ఉల్లాసానికి కృషి చేస్తాయని మాజీ మంత్రి,మేడ్చల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ సర్కిల్ ఎనిమిదవవ డివిజన్ పోచారం పరిధిలోని చౌదరిగుడలో మల్లారెడ్డి,కల్పన ల యాభవ వివాహ్ దినోత్సవం సందర్భంగా పోచారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగిసాయి.. చౌదరిగూడ లోని సెంట్రల్ క్రికెట్ గ్రౌండ్ లో వారం రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో అరవై ఆరు జట్లు పాల్గొనగా , మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పీర్జాదిగూడ జట్టు ఘట్ కేసర్ జట్టు పై విజయం సాధించి ట్రోఫీ ని కైవసం చేసుకుంది . ఈ కార్యక్రమానికి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహకులు సామల సందీప్ రెడ్డి మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికే ఈ మెగా టోర్నమెంట్‌ను నిర్వహించామనీ , ఈ టోర్నీని విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, వాలంటీర్లకు, మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మల్లారెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తులో పోచారం వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సామల సందీప్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ కార్పోరేటర్ లు , పోచారం,ఘట్ కేసర్ మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసి లు,మాజీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు .

# బొల్లారం అగ్ని భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఆర్థిక సహాయం అందించిన ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్‌బడే నాగజ్యోతి




**ప్రజావినికిడి,(వాజేడు):** ములుగు జిల్లా వాజేడు మండలం మోరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని బొల్లారం గ్రామంలో నిన్న రాత్రి ప్రమాద వత్తు శాతం ఇల్లు దగ్ధం అయినా నిరుపేద గిరిజన మహిళ అయిన బాడిశ రాధ ని పరామర్శించి నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యం అందించి 3 వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ప్రభుత్వం కూడా తక్షణమే ఐటిడిఎ ద్వారా టిఆర్ఎఫ్ ఫండ్ తక్షణమే అందించాలి అని అలాగే వారికి ఇందిరమ్మ ఇళ్లు తక్షణమే కేటాయించి తక్షణ సాయం అందించాలి అని డిమాండ్ చేశారు. అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ వారికి ఎల్ల వేళల అండగా ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మోరుమూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పూసం నరేష్ కుమార్ జిల్లా నాయకులు మంచర్ల నాగేశ్వరరావు బట్ట నాగేంద్ర మాజీ వార్డుమెంబర్లు బోదేబోయిన మోహన్ రావు కంతి విజయ్ నాయకులు శ్యామల వీరయ్య చందా లక్ష్మయ్య బట్టి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అయ్యవారిపేట సర్పంచ్



**ప్రజావినికిడి,(వాజేడు):** అయ్యవారిపేట గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన జరిగింది. స్థానిక సర్పంచ్ మడకం బెనిని కొబ్బరికాయ కొట్టి ఈ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం నిధుల నుండి సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డును నిర్మిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్,ఉప సర్పంచ్ కాలేశ్వరపు సర్వేశ్వరరావు, సద్దన్నపు నరసింహ చారి, తెల్లం బుల్లేశ్వరరావు, గోగు నరసింహారావు, తుండే రాజబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశ్యపూర్వకంగా హిందువులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు

## బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ పట్టణంలో నీ ఏబీ కాంప్లెక్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మాట్లాడుతూ,గత కొన్ని రోజులుగా షాద్ నగర్ పట్టణంలో ఉద్దేశ పూర్వకంగానే హిందువుల పై దాడి చేయడం మంచిది కాదని అన్నారు. హిందువుల జోలికి వస్తే ఊరుకునేది లేదు అని అన్నారు. హిందువులపై దాడులు చేయాలని చూస్తే ప్రతి దాడులు తప్పవని తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అదే విదంగా ఏసీపీ లక్ష్మి నారాయణ ను కలిసి హిందువుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కక్కునూరి వెంకటేష్ గుప్త,టంగుటూరు విజయ్ కుమార్,ఇస్నాతి శ్రీనివాస్,చెట్ల వెంకటేష్,శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి,కాసోజు శివ తదితరులు పాల్గొన్నారు.


# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురంలో మంగళవారం నాడు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ప్రధాన కార్యదర్శి కానాలశ్యాంసుందర్రావు ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు ఉప కోశాధికారి గుడా రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్,సహాయ కార్యదర్శి మల్యాల వెంకటేశ్వరరావు, ప్రచారకార్యదర్శి గుడా జయరాం, ఈసీ మెంబర్ చకిలం నరసింహారావు,కస్తూరి,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



బాధిత భర్త విశ్వనాథ్ కు రెండు లక్షల రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీ నందు నివాసం ఉండే విజయకుమారి గుండెనొప్పికి సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,ఆందోజు సత్యంచారి,పగిడిమర్రి శంకర్,నారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాల్ గణేష్ ఉత్సవ మండపం ఛైర్మెన్ మృతి



**ప్రజావినికిడి, (అత్తాపూర్):**
హైదరాబాద్ బేగం బజార్ లోని చూడిబజర్ శ్రీ బాల్ గణేష్ ఉత్సవ మండపం మాజీ ఛైర్మెన్ ఠాకూర్ సందీప్ సింగ్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్య కారణంగా ఉండడంతో చేత మంగళ వారం నాడు మృతి చెందారు.ఈ సందర్భంగా వారి అంత్య క్రియలను నేడు మధ్యాహ్నం పురాణాపూల్ శీతల మాత శ్మశాన వాటికలో నిర్వహించడం జరుగుతుందని వారి కుటుంబీకులు తెలిపారు.

## కూకట్‌పల్లి దోపిడీ కేసులో ముగ్గురి అరెస్ట్

### నిందితుల నుంచి రూ.77 లక్షల రికవరీ

**హైదరాబాద్,మార్చి17ప్రజావినికిడి** కూకట్‌పల్లి ప్రాంతంలో జరిగిన భారీ దోపిడీ కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.77 లక్షల రికవరీ చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం.. కూకట్?పల్లిలో ఖుస్రు, అజిముద్దీన్ అనే వ్యక్తులు కోటి రూపాయల నగదును తీసుకుని వెళ్తుండగా వారిపై గుర్తు తెలియని నలుగురు దుండగులు దాడి చేశారు. కళ్లలో కారం చల్లి, వారి వద్ద ఉన్న కోటి రూపాయల నగదును తీసుకుని పరారయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ కెమెరా దృశ్యాల ఆధారంగా రూ.1 కోటితో పరారైన నలుగురు దుండగుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశారు. మరొకరి కోసం గాలిస్తున్నారు.

## ఆ తీయటి గొంతుకలు ..హనీ ట్రాప్

### మోసపోయారో గుల్ల అవుతారు జాగ్రత్త

### అమ్మాయిల పేరుతో సైబర్ మోసాలు -ప్రజలను హెచ్చరించిన కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్,**మార్చి17ప్రజావినికిడి** మారుతున్న పరిస్థితుల రీత్యా ఒంటరితనానికి అలవాటు పడే యువతను లక్ష్యంగా చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో సైబర్ మోసాలపై ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు హైదరాబాద్ నగర పోలీసులు. ఇందులో భాగంగా 'ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం.. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు అంటూ యువతను ఆకర్షించే రీతిలో సోషల్ మీడియాలో వస్తోన్న యాడ్స్‌పై ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. అయితే, దీని వెనుక ఉన్నది తీయని మాటలు కాదు.. నిలువునా దోపిడీ చేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు పన్నుతున్న హనీట్రాప్ ఇది. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదు. అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలే. మాయమాటలకు బుట్టలో పడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చు కున్నట్లే. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయి. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేశారో.. ఇక అంతే. అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారు. ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ చేస్తూ సెక్స్‌టార్షన్‌కు దిగుతారు. దీంతో పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయం అన్నారు.

## తలకు తగిలే గాయాలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం

### దెబ్బ తగిలిన వెంటనే స్పృహ కోల్పోవడం, తీవ్రమైన తలనొప్పి, వాంతులు,

### లేదా ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి -న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల

**ప్రజావినికిడి ,(శంషాబాద్):మార్చి17,**
తలకు తగిలే గాయాలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదమని డాక్టర్ శ్రీనివాస్ పట్ల తెలిపారు.మలక్ పేట్ యశోద ఆసుపత్రి బృందం అత్యవసర మెదడు శస్త్రచికిత్సతో తలకు తీవ్రమైన గాయం అయిన 12 ఏళ్ల బాలుడికి ప్రాణదానం చేశారు.ఈ సందర్భంగా శంషాబాద్ జోన్ కేంద్రంలోని ఎలైట్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ బోట్ల మాట్లాడుతూ, హైదరాబాద్ లో ఓ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి శంషాబాద్ కి చెందిన ఓ బాలుడు గత కొన్ని రోజుల క్రితం మెట్ల మీదినుండి జారి పడిపోవడంతో తీవ్రమై ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజరీకి గురైన 12 ఏళ్ల బాలుడి ప్రాణాన్ని సమయానికి చేసిన న్యూరోసర్జికల్ జోక్యం ఆధునిక న్యూరో క్రిటికల్ కేర్ ద్వారా వైద్యులు రక్షించారని తెలిపారు.పెద్ద ఎపిడ్యూరల్ హీమరేజ్ తల ఎముక విరుగుడు కారణంగా జరిగే తలకు గాయాలు మెదడులో ఒత్తిడి పెరగడం మెదడు నలిగిపోవడం వల్ల చాలా త్వరగా ప్రాణాపాయ స్థితికి దారితీస్తాయి అని చెప్పారు.ఇటువంటి పరిస్థితుల్లో శాశ్వత నరాల నష్టం నివారించేందుకు తక్షణ నిర్ధారణ, అత్యవసర శస్త్రచికిత్స మరియు గాఢ న్యూరో క్రిటికల్ కేర్ అవసరం అవుతుందని చెప్పారు.వైద్యులు చేసిన సమగ్ర పరీక్షల్లో ఎడమ టెంపరల్ ప్రాంతంలో పెద్ద ఎపిడ్యూరల్ హీమరేజ్ ఉండి, మెదడు మధ్యరేఖ



తారుమారైనట్లు గుర్తించారు. పరిస్థితి ప్రాణాపాయంగా మారే అవకాశం ఉండటంతో న్యూరోసర్జరీ బృందం అత్యవసర క్రానియోటమీ చేసి రక్త గడ్డను విజయవంతంగా తొలగించి బాలుడి పరిస్థితిని స్థిరపరిచిందని చెప్పారు.

**కేసు వివరాలు :**
అత్యవసర విభాగానికి వచ్చినప్పుడు బాలుడు దాదాపుగా స్పృహ కోల్పోయే పరిస్థితిలో ఉన్నాడు.పరీక్షలో ఎడమ పారియేటల్ ప్రాంతంలో వాపు కనిపించడంతో పాటు ఎడమ కంటిలో ఆర్బిటల్ హీమటోమా ఉన్నట్టు గుర్తించారు.పై కంటి పాప పడిపోవడం మరియు కంటి కదలికలు పరిమితంగా ఉన్నట్లు గుర్తించారు. వెంటనే న్యూరోలాజికల్ పరీక్షలు అలాగే రేడియాలజీ పరీక్షలు నిర్వహించారు. సీటీ స్కాన్లో ఎడమ టెంపరల్ ప్రాంతంలో గరిష్టంగా 24 మిల్లీమీటర్ల మందంతో పెద్ద ఎపిడ్యూరల్ హీమరేజ్ ఉండటం,ఎడమ టెంపరల్ ఎముక విరగడం మెదడు మధ్యరేఖ కుడి వైపు 7 మిల్లీమీటర్ల మేరకు మారినట్లు గుర్తించారు. డాక్టర్లు పరీక్షలు చేస్తుండగానే బాలుడు కోమాలోకి వెళ్లిపోయాడు. అతని న్యూరోలాజికల్ పరిస్థితి క్షీణించే ప్రమాదం ఉండటంతో అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. సాధారణ అనస్థీషియాలో అత్యవసరంగా ఎడమ ఫ్రాంటో-టెంపిరో-పారియేటల్ క్రానియోటమీ చేసి ఎడమ టెంపరల్ ఎపిడ్యూరల్ హీమటోమాను తొలగించారు. అలాగే రక్తస్రావం అవుతున్న రక్తనాళాన్ని సరిచేసి రక్తస్రావాన్ని ఆపారు. అనంతరం తల ఎముకను టైటానియం ప్లేట్లు అలాగే స్క్రూలతో తిరిగి అమర్చారు.ఈ శస్త్రచికిత్సను, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ అనస్థీషియా బృందంతో కలిసి నిర్వహించానని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగిని న్యూరో ఐసీయూకి తరలించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచారు. శస్త్రచికిత్స అనంతర పరిస్థితిశస్త్రచికిత్స తర్వాత బాలుడికి వెంటిలేటర్ సహాయం అందించారు మరియు న్యూరో ఐసీయూలో నిశితంగా పర్యవేక్షించారు. మొదటి శస్త్రచికిత్స అనంతర రోజున విజయవంతంగా వెంటిలేటర్ తొలగించారు.అదేవిదంగా క్రమంగా న్యూరోలాజికల్ పరిస్థితి మెరుగుపడింది.అని అన్నారు.

## కొందుర్గు లో మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన

### జిల్లా వైద్య అధికారి డాక్టర్ కే లలితా దేవి , సర్పంచ్ ప్రభాకర్,డిప్యూటీ సర్పంచ్ చంద్రశేఖర్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి





**ప్రజావినికిడి ,షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కొందరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమృత జోసెఫ్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంప్ క్యాంపును కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్,డిప్యూటీ సర్పంచ్ చంద్రశేఖర్,మరియు రంగారెడ్డి జిల్లా వైద్య అధికారిని డాక్టర్ కే.లలితా దేవి,డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, షాద్ నగర్ మార్కెట్ చైర్మన్ సులోచనకృష్ణారెడ్డి,మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి,వార్డు మెంబర్లు వెంకటేష్,నవీన్,శ్రీకాంత్, శ్రీను,ప్రవీణ్,లింగం, వాసూరి,ముత్యాలు,ఏ.పిఎం హరిలాల్,సెక్రటరీ సురేఖ,హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు అలాగే పిహెచ్సి కొందుర్గు వైద్య సిబ్బంది కలిసి మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు.ఈ క్యాంపులో జిల్లా వైద్య అధికారి కే లలితా దేవి మాట్లాడుతూ,
మన గ్రామంనకు ఆరు మంది స్పెషలిస్ట్ వైద్య అధికారులు వచ్చారు అని, అందులో ఒకరు స్త్రీ వైద్యాన్నిపులు, దంత వైద్య నిపుణులు,జనరల్ మెడిసిన్,ఆర్తో, ఆప్తమాలజిస్ట్ మరియు చిన్నపిల్లల వైద్యులు వచ్చారు. అని,వీరి యొక్క సేవలు మన కొందుర్గ మండలం ప్రజలందరూ తప్పకుండా ఉపయోగించుకోవాలని చెప్పారు. అలాగే ఈ క్యాంపులో అన్ని రకాల పరీక్షలు ఫ్రీగా నిర్వహిస్తారు. అని,అలాగే స్త్రీలకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పాప్స్ స్మియర్ పరీక్ష కూడా నిర్వహిస్తారని జిల్లా వైద్య అధికారి తెలియజేశారు.
అలాగే ప్రజలందరికీ కావలసిన మందులన్నీ ఇక్కడ ఫ్రీగా అందజేస్తారని, మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపు సేవలు అందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు.
అలాగే మార్చి 8వ తారీఖున మహిళా ఆరోగ్య దినోత్సవం రోజున క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తగా మన తెలంగాణ ప్రభుత్వము హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరం నుండి 15 సంవత్సరం లోపు అమ్మాయిలకు ఫ్రీగా ఇస్తున్నారని తెలియజేశారు.ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రైవేట్ లో ఇప్పించుకున్నట్లయితే 4 వేల నుండి 5 వేల రూపాయలు ఖర్చు అవుతుందని,అలాంటి మందును మన తెలంగాణ ప్రభుత్వం ఫ్రీ గా ఇస్తున్నందువలన,షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందరూ తీసుకోవాలని తెలియజేశారు. కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ, మన గ్రామంలో స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపులో గ్రామ ప్రజలందరూ కూడా వారి సేవలను వినియోగించుకోవాలని,అలాగే రోగాలు రాకుండా ముందు జాగ్రత్తగా స్త్రీలందరూ వారి యొక్క ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ,ఈ మెగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల వ్యాధులకు ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి వచ్చిన స్పెషలిస్టు వైద్యులచే పరీక్షలు నిర్వహించి వారందరికీ ఫ్రీ మందులు అందజేస్తారని, ఇలాంటి కార్యక్రమమును కొందరు గ్రామ ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలియజేశారు.
కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెగా హెల్త్ క్యాంపులో మొత్తం టోటల్ ఓపి 432 మందినీ పరిశీలించారని,అందులో 80 మంది గైనిక్ ప్రాబ్లమ్ ఉన్న స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు.
అని,71మంది ఆర్థో పేషంట్లను పరిశీలించారని,89 మంది కన్ను సమస్యలు ఉన్నవారిని పరిశీలించాలని,19 మంది చిన్నపిల్లలను పరిశీలించారు అని,44 దంత సమస్యలు ఉన్నవారిని పరిశీలించాలని,జనరల్ మెడిసిన్ వైద్యాధికారి 129 మందిని పరిశీలించారు అని,అలాగే 62 మందికి ల్యాబ్ పరీక్షలు టెస్టులు,12 మంది స్త్రీలకు క్యాన్సర్ కు సంబంధించిన పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు అని డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు,డాక్టర్ అమృత జోసఫ్,ఏ.పీ.ఎం.ఓ వెంకటేశ్వర్లు,ఎం పి హెచ్ ఈ ఓ లు శ్రీనివాస్,రామ్మోహన్,హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, అశ్వక్ ,ఎల్ డి కంప్యూటర్ శివ, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకట ముని, పరమేశ్వర్,ఎంఎల్ హెచ్పి వైద్య అధికారులు,హెల్త్ సూపర్వైజర్ పుష్ప,ఫార్మసిస్ట్ గోపాలకృష్ణ,స్టాఫ్ నర్సులు,ఏఎన్ఎంలు,స్పెషలిస్ట్ వైద్య అధికారులు డాక్టర్ చరణ్ కుమార్ దంత వైద్యులు,డాక్టర్ నబి ఆర్థోపెటిక్,డాక్టర్ దివ్య రెడ్డి జనరల్ మెడిసిన్,డాక్టర్ అనూష గైనకాలజిస్ట్,డాక్టర్ దారా కిషన్ క్యూరాయిషి ఆప్తాలిమిక్,డాక్టర్ గాయత్రి పిల్లల వైద్యులు,అశ్విన్ జ్యోతి నర్సింగ్ ఆఫీసర్ ఆశలు,గ్రామ పెద్దలు మొదలగున వారు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.
జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్కడేషన్ కార్డుల జారీలో కానీ అక్కడేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం



జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆగని అక్రమ నిర్మాణం..



## అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారా?..

## అక్రమ నిర్మాణ దారులకు అధికారులు అంటే భయం లేకుండా పోయిందా?..

## రెండుసార్లు సీజ్ చేసినా మళ్లీ యదేచ్ఛగా నిర్మాణం పూర్తి..

## భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారాయని ఆరోపణలు..

**ప్రజావినికిడి,(కాప్రా):**

అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తాం'..ఇది బల్దియా టౌన్‌ప్లానింగ్ అధికారులు, కమిషనర్ చెప్పే మాటలు..కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. మున్సిపల్ శాఖలో అధికారుల అవినీతి అంతా ఇంతా కాదు ప్రభుత్వ ఆదాయానికే గండికోడుతూ కోట్లు గడించుకుంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి అందులో భాగంగా ఉప్పల్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ చట్టాలను అమలు చేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతికి అండగా నిలిచి అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### రెండుసార్లు సీజ్ చేసిన భవనం మళ్లీ నిర్మాణం

చర్లపల్లి డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్ ముందు అక్రమ నిర్మాణాన్ని రెండుసార్లు అధికారులు సీజ్



చేశారు రెండవసారి షటర్లకు తాళాలు వేసి మరి సీజ్ చేశారని అధికారులు తెలిపారు కానీ నిర్మాణ పనులు ఏదేచ్ఛగా జరిగి ప్రారంభానికి సిద్ధంగా ఉంది దీని వెనుక అధికారులకు దాదాపుగా 10 లక్షల వరకు అందాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల అదే భవనాన్ని నిర్మాణదారుడు మళ్లీ శర వేగంగా పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ప్రజా ప్రతినిధుల పేరుతో అధికారుల సహకారం.?

అక్రమ నిర్మాణం కొనసాగడానికి ప్రజా ప్రతినిధుల అండదండలు, మున్సిపల్ అధికారుల సహకారం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని భారీగా దెబ్బతీస్తూ అక్రమ నిర్మాణాలకు మద్దతు ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండుసార్లు సీజ్ అయినా పనులు ఆగలేదు.ఈ భవనాన్ని అధికారులు రెండు సార్లు సీజ్ చేసినప్పటికీ నిర్మాణదారుడు ఎటువంటి భయం లేకుండా పనులు కొనసాగించాడని ఎవరైనా ప్రశ్నిస్తే స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరిస్తున్నాడని అధికారులు కూడా ఇదే అదనుగా మౌనం వహిస్తున్నారు. వాస్తవానికి ఉప్పల్ ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలను అసలు ప్రోత్సహించారు. కనీసం అధికారులకు వాటికోసం ఫోన్ కూడా చేయరు అలాంటిది స్థానిక ఎమ్మెల్యే పేరు అక్రమ నిర్మాణదారుడు ఉపయోగిస్తున్నాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్నఈ భారీ బహుళ అంతస్తు భవనంలో పలుమార్లు కమర్షియల్ షట్టర్లు సీజ్ చేసినా తిరిగి తొలగించి పనులు కొనసాగించారనే విమర్శలు ఉన్నాయి.టౌన్ ప్లానింగ్ సిబ్బంది తూతూ మంత్రంగా సీజ్ చేసి తమ బాధ్యతను తప్పించుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులను మేనేజ్ చేశారా.?

చర్లపల్లి బహుళ అంతస్తుఅక్రమ నిర్మాణదారుడు బహిరంగంగానే ఎమ్మెల్యే పేరు చెప్పడం అధికారులను మేనేజ్ చేశాం, మీరు ఏంచేసుకుంటారో చేసుకోండి అని స్థానికులకు సవాల్ విసురుతూ యదేచ్ఛగా తన అక్రమ నిర్మాణాన్ని ప్రారంభానికి సిద్ధం చేసుకుంటున్నాడుదీంతో మున్సిపల్ వ్యవస్థ పై అధికారులు పై ప్రజల్లో విశ్వాసం తగ్గిపోతుందని స్థానికులు మండిపడుతున్నారు.ఒక్క అధికారి అవినీతికి పాల్పడడం వలన పూర్తి మున్సిపల్ శాఖకే మచ్చ వస్తుందని అందుకోసమే డిప్యూటీ కమిషనర్ జోనల్ అందించాలని స్థానికులు కోరుతున్నారు.

### జోనల్ కమిషనర్ స్పందన కరువు..

కాప్రా సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల అవినీతిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసిన జోనల్ కమిషనర్ స్పందించకపోవడంతోనే కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని దీనిపై కనీసం మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ అయిన స్పందిస్తారా లేక అవినీతిని ప్రోత్సహిస్తారా అన్న సందేహాలను స్థానికుల వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అడిషనల్ కలెక్టర్ స్థాయిలో విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ చట్టాలను బహిరంగంగా ధిక్కరిస్తూ జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలు మున్సిపల్ అధికార వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి అంటూ స్థానికులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉప్పల్ జోనల్ కమిషనర్,ఎం ఎం సి మున్సిపల్ కమిషనర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆస్తిపన్ను చెల్లింపుదారులకు శుభవార్త

### వడ్డీలో 50శాతం రాయితీ కల్పించిన ఎపి ప్రభుత్వం

**అమరావతి, మార్చి17ప్రజావినికిడి**




మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ఆస్తి పన్ను బకాయిలు పెరిగిపోయిన నేపథ్యంలో బకాయిల వసూలు కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో నెంబర్ 58ని విడుదల చేశారు. దీని ప్రకారం ఈ నెల 31 తేదీలోగా బకాయిలు పూర్తిగా చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ లభిస్తుంది. ఇప్పటికే వడ్డీతో కలిపి పన్ను చెల్లించిన వారికి తదుపరి బిల్లులో ఆ మినహాయింపు మొత్తాన్ని సర్దుబాటు చేసి ఇస్తామని జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు.

# ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

**అమరావతి,మార్చి17ప్రజావినికిడి**

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపీ ఈఏపీసెట్-2026 దరఖాస్తు గడువును అధికారులు పొడిగించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులకు ఇది ఊరటనిచ్చే వార్త. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సెట్ కన్వీనర్ మోహనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల సౌలభ్యం కోసం వివిధ దశల్లో ఆలస్య రుసుముతో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. రూ.1,000 ఆలస్య రుసుముతో మార్చి 28 వరకు, రూ.2,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే, రూ.4,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 6 వరకు, రూ.10,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 10వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన వివరించారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన తర్వాత, అప్లికేషన్ ఫారమ్‌లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు ఏప్రిల్ 11 నుంచి 13 వరకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం అధికారిక వెబ్‌సైట్ cets.apsche.ap.gov.in/eapcet ను సందర్శించాలని కన్వీనర్ సూచించారు. గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకుని విద్యార్థులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరారు.

# కేంద్ర నిధుల కోసం పోరాడండి

### విభజన హామీల కోసం పట్టుపట్టండి

### ఎంపీలతో జితేందర్ రెడ్డి ప్రత్యేక సమావేశం

**న్యూఢిల్లీ,మార్చి17ప్రజావినికిడి**

ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి అందుబాటులో ఉన్న ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపీలు కేంద్రం నుంచి నిధులు రాబట్టేలా కృషి చేయాలని సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్ నూతనంగా సెక్రెటరీ కోఆర్డినేషన్ హోదాలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సాయంత్రం ఈ సమావేశం జరిగింది. సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగింది. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై ప్రత్యేక చర్చ జరిగింది. ముఖ్యంగా విభజన హామీల అమలు, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఏ.పీ. జితేందర్ రెడ్డి.. ఎంపీలకు వివరించారు. అలాగే ఎంపీల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి నుంచి సలహాలు స్వీకరించారు. వీలైనంత వరకు తెలంగాణ ప్రజలకు మేలు జరిగేలా ఎంపీలు కృషి చేయాలని సూచించారు.

# ఆందోళనవద్దు



### 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ : సీఎం చంద్రబాబు



**గ్యాస్ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**పైప్డ్ గ్యాస్ నెట్వర్క్‌ను విస్తృతం చేయాలని అధికారులకు ఆదేశం**

**సిలిండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు తగ్గించాలని సూచన**

**త్వరలో 'ఏపీ వన్' యాప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు ప్రణాళిక**

**అమరావతి, మార్చి17ప్రజావినికిడి**

రాష్ట్రంలో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా ఎల్పిజి నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఎల్‌పిజి నిల్వలు, సరఫరా, సిలెండర్ల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కేంద్రం నుంచి ఆయన అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే వున్న నిల్వకు తోడు అదనంగా మరో 24 వేల టన్నుల ఎల్‌పిజి విశాఖలో అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పిజి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేవన్నారు. ఇకెవైసి, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్ప కాలికంగా ఉత్పత్తి పెంచటంతో పాటు పంపిణీ మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గ్యాస్ సిలెండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు కుదించాలని అన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసే అంశంపై దష్టి పెట్టాలని సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్, పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. పైప్డ్ గ్యాస్ సరఫరాకు సంబంధించి తక్షణం చేయగలమన్న అంశంపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌తో ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మెఘా గ్యాస్ లు సహజ వాయువును సరఫరా చేస్తున్నాయని వివ రించారు. 198 సీఎన్‌జి స్టేషన్ల ద్వారా ఈ సరఫరా జరుగుతోందని తెలిపారు. 1.68 లక్షల డొమెస్టిక్ కనెక్షన్లు ఇచ్చేలా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. దీనిపై స్పందించిన ఆ నెట్‌వర్క్‌లను మరింత విస్తతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

### త్వరలో ఎపి వన్ యాప్

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులను సెన్సిటైజ్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సిటిజన్ సేఫ్టీ అవేర్‌నెస్‌లో వారికి సంక్షిప్త సమాచారాన్ని పంపించాలని అన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు లింక్‌ను యాప్ ద్వారా లేదా వాట్సప్ గవర్నెన్సు ద్వారా వినియోగదారులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనికి సంబంధించి రూపొందిస్తున్న ఏపీ వన్ యాప్‌ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కష్ణబాబు, పంచాయితీరాజ్, పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, సురేశ్ కుమార్, దేవాదాయశాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, వివిధ పెట్రోలియం కంపెనీలు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువతకు ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులు

**యూజీ అండ్ పీజీ విద్యార్థుల కోసం 39 స్పెషల్ కోర్సులు**

**విజన్ 2047 లక్ష్యంగా కార్యాచరణ**

**ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్,మార్చి17ప్రజావినికిడి**

తెలంగాణ యువత కోసం ఉన్నత విద్యామండలి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఆధునిక సాంకేతికతకు అనుసంధానం చేస్తూ కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 'యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమెర్జింగ్ ఏరియాస్' అనే అంశంపై మంగళవారం టి-సాట్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తాము ప్రతిపాదించే కొత్త కోర్సులకు సంబంధించిన వివరాలు తమ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కళలను నిజం చేసేందుకు తెలంగాణలోని అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం సుమారు 39 కోర్సులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి విజన్ లో భాగమైన 2047 లక్ష్యాన్ని పూర్తి చేసే ప్రయత్నంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కొత్త కోర్సులను రూపొందించా మన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 19 కోర్సులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం మరో 10 కోర్సులను తక్షణమే ఉపాధి కల్పించేవిగా ఆచరణలోకి తేబోతున్నామని, ఏఈడీపీ( అప్రెంటీస్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రోగ్రామ్స్)లో భాగంగా మరో 10 కోర్సులు ప్రవేశపెడుతున్నామని స్పష్టం చేశారు. 2030 సంవత్సరానికీ మూడు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి పబ్లిక్ అండ్ ప్రయివేటు భాగస్వామ్యంతో తెలంగాణాలోని వివిధ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఏర్పడే అవకాశాలున్నాయని, ఆ ఉద్యోగాలను సాధించేందుకు తెలంగాణ యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ఉన్నత విద్యామండలి పనిచేస్తుందని బాలకిష్టారెడ్డి వివరించారు. కళాశాలల్లో క్వాలిటీ టీచింగ్, మానిటరింగ్, అకడమిక్ పార్టిసిపేషన్, రీసెర్చ్ తదితర అంశాలను తప్పనిసరిగా పాటించాలని ఛైర్మన్ సూచించారు. వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్ వంటి ప్రత్యేక కోర్సులలో విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించే ప్రయత్నంలో భాగంగా యూనివర్సిటీలకు, ఆయా కళాశాలకు తగిన సలహాలు-సూచనలు అందిస్తున్నామన్నారు. మండలి మరో వైస్ ఛైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు కోర్సు పూర్తి చేయడంతో పాటు నైపుణ్యం తప్పని సరిగా ఉండాలని సూచించారు. ఎన్ని ఉన్నత చదువులు చదివినా నైపుణ్యం లేని చదువువల్ల ప్రయోజనం, ఉపాధి రెండూ ఉండవన్నారు. కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ యూనివర్సిటీ లేదా కళాశాల తాము నిర్వహించే కోర్సులకు సంబంధించి ఖచ్చితంగా ల్యాబ్స్ నిర్వహించాలని సూచించారు.

# సమాజానికి చీడలా..
# డ్రగ్స్ మహమ్మారి !



**మార్చి17ప్రజావినికిడి**

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమిపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నుంచిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# అరటి ఎగుమతులు ఢమాల్

## ముందుకు రాని కొనుగోలుదారులు -ఆందోళనలో అరటి రైతులు

**అనంతపురం,మార్చి17ప్రజావినికిడి**

పశ్చిమ దేశాల్లో కొనసాగుతున్న యుద్ధంతో అరటి రైతులు కుదేలవుతున్నారు. ఎగుములు ఆగి, ధరలు పడివపోవడంతో పలు చోట్ల అరటి రైతులు ఆందోళనకు దిగారు. తమ పంటలను కొనుగోలు చేయాలని కోరుతున్నారు. 20 రోజుల క్రితం ఆశాజనకంగా ఉన్న అరటి ధర ఉన్నఫలంగా పడిపోయింది. కిలో రూ.5కు కూడా కొనే నాథుడు కరువవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అరటి సాగు గణనీయంగా ఉంది. తాడిపత్రి, శింగనమల, కళ్యాణదుర్గం, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో ఈ పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. దాదాపు 47 వేల ఎకరాల్లో ఈ ఏడాది అరటి సాగైంది. ఫిబ్రవరిలో కిలో రూ.22 నుంచి రూ.24 వరకు ధర పలికింది. వారం రోజులుగా అరటిపై యుద్ధం నీడలు కమ్ముకోవడంతో ఎగుమతి పూర్తిగా ఆగిపోయింది. కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతదో తోటల్లోనే అరటి కాయలు వాడిపోతున్నాయి. ఎకరా విస్తీర్ణంలో అరటి సాగు, కోత కూలి కలుపుకొని సుమారు రూ.1.40 లక్షల వరకూ ఖర్చవుతోంది.



ఎకరాకు 20 టన్నులు దిగుబడి వస్తోంది. ప్రస్తుత ధర ప్రకారం ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే వచ్చే అవకాశముంది. అది కూడా మొదటి పంట అయితేనే ఈ ధర వస్తుంది. పంట కొనుగోలుకు వ్యాపారి వస్తేనే ఇది సాధ్యమవుతుంది. లేదంటే ఎండ తీవ్రతకు నెల రోజుల్లో గెలలు నేలకొరిగే ప్రమాదం ఉంది. రెండు, మూడో ఏడాది పంటను అడిగేవారు కరువయ్యాడు. మైక్రోసన్ అరటిని సాగు చేసిన వారి పొలాల్లో పంట కోత దశలో నాణ్యతగా ఉంది. ఎకరాకు 20 టన్నుల దిగుబడి వచ్చింది. వారం ముందు వరకు వ్యాపారులు టన్ను రూ.20 వేలకు అడిగారు. ప్రస్తుతం వారికి ఫోన్ చేస్తే ధర పడిపోయిందంటూ టన్ను ఐదు వేల రూపాయలకు కూడా కొనుగోలుకు ముందుకురావడం లేదని వాపోతున్నారు. పంట కోయకపోతే గెలలు నేలకొరిగిపోయి పూర్తిగా నష్టపోతామని అంటున్నారు. ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఐసిస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు

## మొరాదాబాద్‌లో డెంటల్ విద్యార్థి అరెస్ట్

**లక్నో,మార్చి17ప్రజావినికిడి**



యుపిలో టెర్రరిస్ట్ సంబంధాలు ఉన్నవారిపై దాడులు కొనసాగుతున్నాయి. నిషేధిత ఉగ్రవాద సంస్థ ఐసిస్‌తో ఆన్‌లైన్‌లో సంబంధాలున్నాయనే ఆరోపణలతో 19 ఏళ్ల వైద్య విద్యార్థిని యుపి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భారత్‌లో పనిచేస్తున్న ఐసిస్ అనుబంధ ఆన్‌లైన్ నెట్‌వర్క్ కార్యకలాపాలపై కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, షహరాన్‌పూర్ జిల్లాకు చెందిన హారీష్ అలీని ఆదివారం మొరదాబాద్‌లో అరెస్ట్ చేసినట్లు ఎటిఎస్ ఒక ప్రకటనలో తెలిపింది. బిడిఎస్ (డెంటిస్ట్) రెండో సంవత్సరం చదువుతున్న హారీష్ అలీ, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మరియు సెషన్, డిస్కార్డ్ వంటి ఎన్‌క్రిప్టెడ్ అప్లికేషన్‌ల ద్వారా ఐసిస్ సభ్యులు, సానుభూతిపరులతో సంబంధాలు కలిగి ఉన్నాడని అధికారులు పేర్కొన్నారు. ఐసిస్ భావజాలాన్ని ప్రచారం చేయడానికి, దేశంలో ఉగ్రవాద సంస్థను బలోపేతం చేయడానికి వ్యక్తులను నియమించడం లక్ష్యంగా ఆన్‌లైన్ గ్రూపులను సృష్టిస్తున్నారని ఎటిఎస్ తెలిపింది. నిందితులు అల్ ఇత్తిహాద్ మీడియా ఫౌండేషన్ అనే పేరుతో ఒక ప్రత్యేక గ్రూపును కూడా నడిపారని, భారత్‌తో పాటు విదేశాల్లో ఐసిస్ నెట్‌వర్క్‌లోని వ్యక్తులతో సంబంధాలు కొనసాగించారని అధికారులు తెలిపారు. లక్నోలోని ఎటిస్ పోలీస్ స్టేషన్‌లో యుఎపిఎ మరియు బిఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎటిఎస్ పేర్కొంది.

-------

# వీడియో సరదా ప్రాణం తీసింది..

## కెమెరా ముందు ఛాతిలో పిస్టల్ తో కాల్చుకున్న యువకుడు!

**మార్చి17ప్రజావినికిడి**

సోషల్ మీడియా వీడియోల మోజులో పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. తాజాగా తూర్పు ఢిల్లీలో ఇలాంటి అత్యంత దారుణమైన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. కేవలం సరదా కోసం, ఓ స్టంట్ వీడియో చిత్రీకరిస్తూ 28 ఏళ్ల యువకుడు తన ప్రాణాలను తానే తీసుకున్నాడు. సోదరుడు కెమెరాలో రికార్డ్ చేస్తుండగానే, తన ఛాతిపై తుపాకీ పెట్టుకుని ట్రిగ్గర్ నొక్కి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం న్యూ అశోక్ నగర్‌లోని దల్లుపురా గ్రామానికి చెందిన పవన్ (28) ఈ ఘటనలో మరణించాడు. తన కజిన్ అయిన హిమాన్షుకు చెందిన లైసెన్స్‌డ్ పిస్టల్‌ను పవన్ తన చేతిలోకి తీసుకుని ఎగాదిగా పరీక్షించాడు. ఈ క్రమంలో ఓ స్టంట్ వీడియో తీయాలని నిర్ణయించుకున్నాడు. హిమాన్షు ఈ ఘటనను తన మొబైల్‌లో చిత్రీకరిస్తుండగా, పవన్ తుపాకీలోకి



మ్యాగజైన్ లోడ్ చేశాడు. “ఆ బటన్ నొక్కు లోపలికి వెళ్తుంది“ అని హిమాన్షు సూచించడం వీడియోలో వినిపించింది.

ఆ తర్వాత పవన్ తుపాకీని కాక్ చేయగా, హిమాన్షు “ఫైర్ చేయొద్దు“ అని హెచ్చరించాడు. కానీ, ఆ మాటలను పవన్ ఏమాత్రం పట్టించుకోలేదు. క్షణాల వ్యవధిలోనే తుపాకీని తన ఛాతి ఎడమ వైపు పెట్టుకుని, కెమెరా వైపు చూసి చిన్నగా నవ్వాడు. మరుక్షణమే ట్రిగ్గర్ నొక్కడంతో తూటా దూసుకెళ్లింది. తీవ్ర రక్తస్రావంతో పవన్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఈ అనూహ్య పరిణామంతో షాక్‌కు గురైన హిమాన్షు.. “సోదరా, ఏం పని చేశావ్?“ అని భయంతో అరవడం వీడియోలో రికార్డయింది.వెంటనే పవన్‌ను వసుంధర ఎన్‌క్లేవ్‌లోని ధర్మశిల ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలాన్ని, ఆసుపత్రిని పరిశీలించాయి. హిమాన్షుకు చెందిన లైసెన్స్‌డ్ పిస్టల్‌తో పాటు 10 లైవ్ క్యాట్రిడ్జ్‌లను, ఘటనను రికార్డ్ చేసిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీడియో ఆధారాలు, ప్రాథమిక విచారణ ఆధారంగా న్యూ అశోక్ నగర్ పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్ 105, ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇటానగర్‌లో విరిగిపడ్డ కొండచరియలు

## గోడకూలి నలుగురు మృత్యువాత

**ఇటానగర్,మార్చి17ప్రజావినికిడి** :



కొండచరియలు విరిగిపడడంతో గోడ కూలి నలుగురు మృతి చెందారు. ముగ్గురికి గాయాలయ్యాయని ఇటానగర్ అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సోమవారం సాయంత్రం ఇటానగర్‌లో నీతి బీహార్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మృతి చెందిన వారిని చోకి తసర్, రతన్ బర్మాన్, గోడక్ రాజా, గోడక్ టాబిన్‌లుగా అధికారులు గుర్తించారు. నిర్మాణ పనుల్లో భాగంగా కొంతమంది కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. ఈ సమయంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే ఎస్‌డిఆర్ఎఫ్ బృందం, జిల్లా యంత్రాంగం అక్కడికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. రెస్క్యూ బృందం ఘటనా స్థలం నుంచి నాలుగు మృతేహాలను వెలికితీశారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు అని ఇటానగర్ ఎస్‌పి జుమార్ బసర్ మీడియాకు వెల్లడించారు.

# సత్తా చాటేందుకు సన్ రైజర్స్ సిద్ధం..



వేదిక ఏదైనా సరే... ఓపెనర్లు బరిలోకి దిగితే చాలు... బౌండరీల మోత... సిక్సర్ల వర్షం... అమాంతంగా స్కోరు బోర్డు పరుగులు పెడుతుంది. ఎవరికీ సాధ్యకాని రికార్డుల్ని తిరగరాసే సన్ రైజర్స్ హైదరాబాద్... తాజా సీజన్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపించేందుకు జట్టును కూడగట్టుకుంది. తిరుగులేని విజయాలతో ప్రత్యర్థి జట్లపై సత్తా చాటబోతోంది.టీ20 వరల్డ్ కప్ పోటీల్లో భీకర బ్యాటింగ్ శైలితో ఆకట్టుకున్న ఇషాన్ కిషన్, వైబ్రేటింగ్ బ్యాటింగ్ కి మారుపేరుగా నిలిచిన అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలితో క్రికెట్ స్టేడియాలను షేక్ చేయాలని ఎదురుచూస్తున్నారు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి చివరిదాకా ఒకటే పంథాతో అత్యధిక పరుగులు రాబట్టాలనే ఆలోచనతో బ్యాట్స్ మెన్లు మానసిక సంసిద్ధతతో బరిలో దిగి సత్తా చాటాలని ఎదురుచూస్తున్నారు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ ప్యాట్ కమిన్స్ సారథ్యంలో సన్ రైజర్స్ జట్టు సత్తా చాటేందుకు సిద్ధమైంది. డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ గా ఉన్న ఐపీఎల్ టీమ్ కాలక్రమంలో సన్ రైజర్స్ హైదరాబాద్ గా పేరు మార్చుకుంది. 18 సీజన్లలోనూ... అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన సన్ రైజర్స్... ప్రతిభావంతమైన జట్టుగా ఎదిగింది. డేవిడ్ వార్నర్ కెప్టెన్సీలో ప్రత్యర్థి జట్లపై మెరుగైన ప్రదర్శన చేసి.. ఐపీఎల్ 2016 సీజన్ ట్రోఫీని చేజిక్కించుకుంది. 2018, 2024 సీజన్లలో ఫైనల్ చేరుకుని పరాజయాన్ని చవిచూసింది. సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెన్ను గాయంతో ఉన్నాడు. దీంతో కమిన్స్ టి20 ప్రపంచకప్‌కు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ఆరంభమయ్యేలోపు అతడు పూర్తిగా కోలుకునే అవకాశాలున్నాయి. లేకుంటే కమిన్స్ స్థానంలో కొత్త సారథి సన్ రైజర్స్ హైదరాబాద్‌ను లీడ్ చేసే అవకాశం ఉంది. కెప్టెన్సీ రేసులో ముగ్గురు ప్లేయర్ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్‌లు కెప్టెన్సీ రేసులో ఉన్నారు. ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా ఐపీఎల్ 2026కు దూరమైతే.. ఈ ముగ్గురిలో ఒకరు కెప్టెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇషాన్ కిషన్‌కు సారథ్య బాధ్యతలు అప్పజెప్పే అవకాశం ఉందని తెలుస్తోంది. గతేడాది ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ ట్రోఫీ సాధించాడు. 2016లో జరిగిన అండర్ 19 ప్రపంచకప్‌లో టీమిండియా కెప్టెన్‌గా ఉన్నాడు. అప్పుడు భారత జట్టును విశ్వవిజేతగా నిలిపాడు.



# బుమ్రా ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ టీ20 ప్లేయర్

● సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్

టీ20 క్రికెట్ చరిత్రలో ఆల్‌టైమ్ అత్యుత్తమ ఆటగాడు ఎవరనే చర్చకు సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఆసక్తికర సమాధానమిచ్చాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ టీ20 ప్లేయర్ అని తెలిపాడు. కొత్త బంతి అయినా.. పాత బంతి అయినా చివరకు సూపర్ ఓవర్ అయినా.. బుమ్రా చేతికి బంతి ఇస్తే మ్యాచ్‌ను గెలిపిస్తాడని వివరణ ఇచ్చాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా వికెట్లు తీయగల సామర్థ్యం అతనికి ఉందని కొనియాడాడు. అయితే తనకు బౌలింగ్ చేయనంత వరకే బుమ్రా గ్రేటెస్ట్ బౌలర్ అని చమత్కరించాడు. తనతో పాటు విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్ వంటి దిగ్గజ బ్యాటర్ల పేర్లు చెప్పకుండా.. డివిలియర్స్ ఒక బౌలర్‌ను ఎంచుకోవడం విశేషం. 2013 మార్చిలో టీ20ల్లోకి అరంగేట్రం చేసిన బుమ్రా.. 270 మ్యాచ్‌లు ఆడి 345 వికెట్లు తీసాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున 95 మ్యాచ్‌ల్లో 121 తీసాడు. టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున 145 మ్యాచ్‌ల్లో 183 వికెట్లు తీసాడు. ముంబై తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. మరోవైపు పాకిస్థాన్ మాజీ పేసర్ ఆకిబ్ జావేద్..జస్‌ప్రీత్ బుమ్రాపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. బుమ్రా విలక్షణమైన బౌలింగ్ యాక్షన్‌తోనే బ్యాటర్లకు లయ దొరకదని చెప్పిన ఆకిబ్ జావేద్.. అతన్ని మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్‌తో పోల్చాడు. 'ఫాస్ట్ బౌలింగ్‌లో బుమ్రా ఒక ఉస్మాన్ తారిఖ్ లాంటివాడు'అని అభివర్ణించాడు. అయితే ఈ పోలికపై భారత క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ప్రపంచ స్థాయి పేసర్‌ను ఒక సాధారణ స్పిన్నర్‌తో పోల్చడమేంటని నెటిజన్లు మండిపడుతున్నారు.

# హాట్ ఫేవరేట్‌గా బరిలో బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాయల్ ఛాలెంజర్స్ టీమ్ ప్రత్యేకతను సంతరించుకుంది. క్రీజులో దిగడమే ఆలస్యం పరుగుల వరద పారించాలనే లక్ష్యంతో ఆడే బ్యాట్స్ మెన్లున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్ లోనూ అత్యుత్తమంగా రాణించాలని ఆటగాళ్లు ఉవ్విళ్లూరు తున్నారు. ఆల్ రౌండర్లతో ఆటగాళ్లు కూర్పు... జట్టు జవసత్వాలు కూడగట్టుకుని ఈ సీజన్లో రెట్టింపు ఉత్సాహంతో సత్తాచాటేందుకు సిద్ధమైంది. గత సీజన్లోనే ఆర్సీబీ సారథ్యం బాధ్యతలు విరాట్ కోహ్లీ నుంచి రజత్ పాటిదర్ అందుకున్నారు. సీనియర్ ఆటగాళ్ల సమన్వయంతో జట్టును సమర్థవంతంగా నడిపించిన పాటిదర్, ట్రోఫీ సాధన కలను సాకారం చేశాడు. గత సీజన్లో ఛాంపియన్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో ఒక్కొక్కరిది ఒక్కో పాత్ర పోషించారు. అందరూ అద్భుతంగా ఆటడంతో 18ఏళ్లనాటి నిరీక్షణ ఫలించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటిదాకా 18 సీజన్లలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ చేసి నాలుగుసార్లు ఫైనల్ కు చేరుకుంది. మూడుసార్లు రన్నర్ గా నిలిచింది. 2025 సీజన్ లో ఛాంపియన్ గా నిలిచింది. ఆర్సీబీ ట్రోఫీని తొలిసారిగా ముద్దాడింది. అదే ఉత్సాహంతో ఈ సీజన్లోనూ అత్యుత్తమ ప్రదర్శనతో వరుసగా రెండోసారి ట్రోఫీకోసం డిపెండింగ్ ఛాంపియన్ గా సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. ఐపీఎల్ లో ఆర్సీబీ విలక్షణమైన జట్టుగా అవతరించింది. సరికొత్త సీజన్ లో అద్భుతమైన ఆటగాళ్లతో జట్టు సిద్ధమైంది. డిపెండింగ్ ఛాంపియన్ గా ప్రత్యర్థి జట్లతో తలపడి భారీ స్కోర్లు నమోదు చేయాలనే సంకల్పంతో ఉంది. కెప్టెన్ రజత్ పాటిదర్ తనదైన శైలితో ఆటతీరును ప్రదర్శించబోతున్నాడు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సీనియర్ ఆటగాళ్ల సూచనలు, సలహాలు తీసుకుని వ్యూహాత్మకంగా జట్టును ముందుకు నడిపించాలనే తపనతో ఉన్నారు. ఐపీఎల్ మ్యాచ్ లు ఇప్పటిదాకా జరిగిన మ్యాచులు వేరు... ఇపుడు కొత్త ఆటగాళ్లతో బరిలో దిగి ప్రత్యర్థి జట్టును ఆటకట్టించడమే ధ్యేయంగా ఆటగాళ్లు సన్నాహాలు చేస్తున్నారు. ఐపీఎల్ లో ఒక ఆటగాడు.. ఒకే ఫ్రాంఛైజీలో సుదీర్ఘ కాలం కొనసాగడంలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీకే సాధ్యమైంది. ఐపీఎల్ 18 సీజన్లలో అత్యుత్తమ బ్యాటింగ్ ప్రదర్శనతో ఆల్ టైమ్ రికార్డు విరాట్ కోహ్లీ పేరుతోనే కొనసాగుతోంది. 18 సీజన్లలో 267 మ్యాచులను ఆడిన విరాట్ కోహ్లీ 8661 పరుగుల రికార్డు సొంతం చేసుకున్నాడు. అలాగే అన్ని సీజన్లలో కలిపి విరాట్ కోహ్లీ 771 బౌండరీలను చేశారు. 291 సిక్సర్లు కొట్టారు. ఐపీఎల్ కెరీర్ లో విరాట్ కోహ్లీ 8 సెంచరీలు, 63 అర్ థశతకాలను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రతి సీజన్లోనూ విరాట్ కోహ్లీ అత్యధిక స్కోరు సాధించడంలో వెనుకాడలేదు. ఈ సీజన్ లోనూ... బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నారు. మరోసారి ఆర్సీబీకి ట్రోఫీని అందివ్వాలనే ఉద్దేశంతో విరాట్ విశేష కృషి చేస్తున్నారు. చాలా సందర్భాల్లో విరాట్ కోహ్లీ సాధించిన పరుగులే.. ప్రత్యర్థి జట్టుపై విజయం సాధించేలా చేసింది. అత్యధిక పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లీ ఆటతీరు మారిపోతుంది. క్రీజులో నిలబడి... బంతులకు, సాధించాల్సిన స్కోరు అంతరం పెరిగినపుడు కోహ్లీ విశ్వరూపం చూపిస్తారు. ఈ సీజన్లోనూ అత్యధిక పరుగుల సాధనలో సత్తా చాటాలని కోహ్లీ ప్రయత్నిస్తున్నారు. ఆటలోకి అడుగుపెట్టినప్పటినుంచి స్కోరు బోర్డును పరుగులు పెట్టించే ఆటగాళ్లు ఆర్సీబీ సొంతమైంది.

# కేకేఆర్ ఫ్రాంచైజీతో నాది విడదీయని బంధం

● టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్



కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) ఫ్రాంచైజీతో తనది విడదీయని బంధమని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. కేకేఆర్‌తో తనకు అదృష్టమని, కెప్టెన్‌గా, కోచ్‌గా తనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టిందన్నాడు. అసలు తాను టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ప్రధాన కారణం కేకేఆర్ అని గంభీర్ స్పష్టం చేశాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ విజేతగా నిలవడంలో హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ కీలక పాత్ర పోషించాడు. టీమ్ సెలెక్షన్ నుంచి మైదానంలో అమలు చేసే వ్యూహాల వరకు అన్నీ తానై నడిపించాడు. దాంతో ఆటగాడిగా.. కోచ్‌గా టీ20 ప్రపంచకప్ గెలిచిన ఘనతను అందుకున్నాడు. అంతేకాకుండా భారత జట్టుకు రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన ఏకైక కోచ్‌గా గంభీర్ చరిత్రకెక్కాడు.తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంలో కేకేఆర్ ఫ్రాంచైజీది కీలక పాత్ర అని గంభీర్ తెలిపాడు.' 7-8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత నేను కోల్‌కతా జట్టు మెంటార్‌గా బాధ్యతలు చేపట్టాను. ఆ సీజన్‌లో కేకేఆర్ మెరుగైన ప్రదర్శన చేసి విజేతగా నిలవడంతో అప్పటి బీసీసీఐ సెక్రటరీ జై షా టీమిండియా హెడ్ కోచ్ పదవిని ఆఫర్ చేశాడు. అయితే గతంలో నాకు హెడ్ కోచ్‌గా పనిచేసిన అనుభవం లేదు. దాంతో మొదట్లో సంకోచించాను. మెంటార్‌గా ఉండటానికి, హెడ్ కోచ్‌గా ఉండటానికి చాలా తేడా ఉంటుంది. అయినప్పటికీ భారత క్రికెట్‌పై నాకు ఉన్న అనుబంధం కారణంగా ఈ సవాల్‌ను స్వీకరించేందుకు అంగీకరించాను. ఐపీఎల్ 2024 సీజన్‌లో నేను కేకేఆర్ మెంటార్‌గా బాధ్యతలు చేపట్టకపోయినా.. ఆ జట్టు టైటిల్ గెలవకపోయినా ఈ రోజు నేను టీమిండియా హెడ్ కోచ్‌గా ఉండేవాడిని కాదు. నా ఎదుగుదలకు కోల్‌కతానే ఒక ప్రధాన కారణం. కెప్టెన్‌గా.. ఇప్పుడు కోచ్‌గా కూడా కోల్‌కతా నాకు ఎప్పుడూ అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఆ జట్టుతో.. ఆ నగరంతో నాకు ఒక ప్రత్యేకమైన బంధం ఉంది.

# సంజూ శాంసన్ కేరళకు గర్వకారణం: సీఎం పినరయి విజయన్





**హైదరాబాద్:** టీ20 వరల్డ్ కప్ హీరో సంజూ శాంసన్ కేరళ సీఎం పినరయి విజయన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో సీఎం అధికార నివాసానికి సంజును ఆహ్వానించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. మెగా టోర్నీలో కీలక సమయంలో అద్భుత ఆటతీరుతో టీమిండియాకు కప్ అందించడంలో ముందున్నందుకు సంతోషంగా ఉందని, కేరళకు గర్వకారణమని కొనియాడారు. తన ఆటతో కేరళ క్రికెట్ ఆటగాళ్లకు ఆదర్శనీయంగా నిలిచారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ తరహా ప్రదర్శనతో భవిష్యత్‌లో మరిన్ని విజయాలు అందించాలని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సంజు.. వెస్టిండీస్‌పై నాకౌట్ మ్యాచ్‌లో 89, సెమీ-ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 89, న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో మరో 89 పరుగులు చేశాడు. మార్చి 8న న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో ఓడించి ꠰20 ప్రపంచ కప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది టీమిండియా. ఈ విజయంతో భారత్ సొంతగడ్డపై ꠰20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న మొదటి జట్టుగా, 2024లో విజయం సాధించిన తర్వాత వరుసగా టైటిల్స్‌ను గెలుచుకున్న మొదటి జట్టుగా మరియు మూడుసార్లు (2007, 2024, మరియు 2026) ట్రోఫీని అందుకున్న మొదటి జట్టుగా భారత్ నిలిచింది.సంజూ శాంసన్ టోర్నమెంట్‌లో ఐదు ఇన్నింగ్స్‌లలో 80.25 సగటుతో, 199.37 స్ట్రైక్ రేట్‌తో 27 ఫోర్లు, 24 సిక్స్‌లతో 321 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు.

# ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా

## శరవేగంగా సాగుతున్న షూటింగ్

ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.



------------

# చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా

## ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్

ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు. ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాన్..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్ని ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.



# బాలీవుడ్ అశ్లీలతపై కఠిన నియంత్రణ ఉండాల్సిందే



బాలీవుడ్ తన స్థాయిని దిగజార్చుకుంటూ, ప్రేక్షకులను ఆకర్షించడం కోసం అన్ని హద్దులను దాటేస్తోందని స్టార్ హీరోయిన్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శించారు. చౌకబారు ట్రిక్కులతో అశ్లీలతను ప్రోత్సహిస్తున్న సినీ పరిశ్రమ తీరును దేశమంతా ఛీకొడుతున్నా, వారికి ఏమాత్రం సిగ్గు ఉన్నట్లు అనిపించడం లేదని ఆమె మండిపడ్డారు. ఇలాంటి అభ్యంతరకర ప్రదర్శనలకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం బాలీవుడ్‌పై కచ్చితంగా కఠినమైన నియంత్రణ విధించాలని, అప్పుడే ఈ అశ్లీలతకు ఎండ్ కార్డ్ పడుతుందని కంగనా గట్టిగా నొక్కి చెప్పారు.

అసలు ఈ వివాదం 'కేడీ.. ది డెవిల్' అనే కన్నడ చిత్రం కోసం రూపొందించిన హిందీ పాటతో మొదలైంది. ఈ పాటలోని సాహిత్యం పచ్చిగా, డబుల్ మీనింగ్ డైలాగులతో ఉందంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నారు. కేవలం సాధారణ ప్రజలే కాకుండా, ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ కూడా కమర్షియల్ సాంగ్ రైటింగ్ ఇంతగా దిగజారిపోవడం బాధాకరమంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో నోరా ఫతేహి నటించిన ఈ పాటను ఇప్పటికే యూట్యూబ్ నుంచి తొలగించారు. అంతేకాకుండా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని చిత్ర బృందానికి నోటీసులు జారీ చేయడం గమనార్హం.

# విడుదలకు ముందే ఓవర్సీస్‌లో ఉస్తాద్ వసూళ్ల మోత

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదలకు కేవలం రెండు రోజులే మిగిలి ఉంది. సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని అంటుతుండగా, విడుదలకు ముందు వస్తున్న అప్‌డేట్లు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోలకు ఇంకా సమయం ఉండగానే, అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఏకంగా 250ఖ డాలర్ల (సుమారు రూ. 2.31 కోట్లు) మార్క్‌ను దాటేసింది. ఈ ట్రెండ్ చూస్తుంటే ప్రీమియర్లతోనే భారీ వసూళ్లు ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

మరోవైపు దర్శకుడు హరీశ్ శంకర్ సినిమా ఫైనల్ అవుట్‌పుట్‌పై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ... "సినిమా ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా సంతోషంగా ఉంది. అభిమానులకు కావాల్సిన మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ కచ్చితంగా లభిస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన మాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాలో పవన్ మాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, కీలక పాత్రల్లో పార్థిబన్, గౌతమి, రావు రమేశ్ వంటి ప్రముఖ నటులు నటిస్తున్నారు. సినిమాకు సంగీతం మరో ప్రధాన బలంగా నిలుస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. దీనికి తోడు నేపథ్య సంగీతాన్ని స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ అందించడం విశేషం. ఆయన అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళ్తుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతోంది. అలాగే, సాధారణ ప్రేక్షకులకు కూడా అందుబాటులో ఉండేలా టికెట్ ధరలను నిర్ణయించడం సినిమాకు కలిసొచ్చే అంశంగా మారింది. ఈ నిర్ణయం వల్ల ఓపెనింగ్స్ మరింత భారీగా ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న క్రేజ్, అడ్వాన్స్ బుకింగ్స్ జోరు చూస్తుంటే 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.



# వ్యక్తిగత జీవితాలపై కెమెరాల కన్ను

## ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యం

## విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ



విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.



# పవన్ కోసం కథ కూడా వినలేదు.. పదేళ్ల నా కల నెరవేరింది: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలిసి నటించాలన్న తన చిరకాల స్వప్నం 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో నెరవేరిందని ప్రముఖ నటి రాశీ ఖన్నా అన్నారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ దశాబ్ద కాలంగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆమె, ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పలు ఆసక్తికర విశేషాలను మీడియాతో పంచుకున్నారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. "నా తొలి చిత్రం చేస్తున్నప్పటి నుంచే పవన్ కల్యాణ్ గారి స్టార్‌డమ్, పవనిజం గురించి ఎంతో విన్నాను. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని అప్పటినుంచే అనుకున్నాను. అందుకే హరీశ్ శంకర్ గారు ఈ అవకాశం ఇవ్వగానే, కథ కూడా వినకుండానే వెంటనే ఓకే చెప్పేశాను" అని రాశీ ఖన్నా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్‌తో పనిచేయాలనే కోరికతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తాను ఎంతో కష్టపడ్డానని రాశీ తెలిపారు. పవన్ కల్యాణ్ గారి బిజీ షెడ్యూల్స్ కారణంగా తన డేట్స్‌ను సర్దుబాటు చేసుకున్నానని, కొన్నిసార్లు పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటల పాటు కూడా పనిచేశానని గుర్తుచేసుకున్నారు. ఈ చిత్రంలో తాను 'శ్లోక' అనే ఆధునిక యువతి పాత్రలో కనిపిస్తానని, తనపై చిత్రీకరించిన ఒక మాస్ పాట అభిమానులను ఉర్రూతలూగిస్తుందని ఆమె వివరించారు. 'గబ్బర్ సింగ్' తరహాలోనే 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా, అదే సమయంలో మంచి కుటుంబ కథాంశంతో అలరిస్తుందని రాశీ ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాతో ప్రేక్షకులు మళ్లీ 'వింటేజ్ పవన్ కల్యాణ్'ను తెరపై చూస్తారని ఆమె అన్నారు. శ్రీలీల మరో కథానాయికగా నటించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. 2014లో 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన రాశీ ఖన్నా, తొలి చిత్రంతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత 'బెంగాల్ టైగర్', 'సుప్రీమ్', 'జై లవ కుశ', 'తొలిప్రేమ' వంటి విజయవంతమైన చిత్రాలతో అగ్ర కథానాయికగా ఎదిగారు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ చిత్ర పరిశ్రమల్లోనూ నటిస్తూ తన కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613